ఎంపీ నామా పరామర్శ

రాజేశ్వరరావును పరామర్శిస్తున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

దమ్మపేట రూరల్, జనవరి 25: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు–ప్రజాప్రతినిధులు రావు జోగేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, దారా మల్లికార్జునరావు, ఉయ్యాల చినవెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభం

భద్రాచలం, జనవరి 25: భద్రాచలం పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు క్యాంప్ కార్యాలయం ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ గురువాం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు.

మణుగూరు టౌన్: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు, జూలూరుపాడు: ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, దుమ్ముగూడెం: ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, చర్లలో ర్యాలీ..

పాల్వంచ: కొమ్ముగూడెం జడ్పీహెచ్ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున విద్యార్థినులు

నీతివంతమైన పరిపాలనకు ఓటే వజ్రాయుధం

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, బీటీపీఎస్‌లో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు, కళాశాలల విద్యార్థులతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ''నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలనను అందించే వజ్రాయుధమే.. ఓటు'' అని, అధికారులు అన్నారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఓటు హక్కును అర్హులంతా పొందాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఓటు వేస్తే ధైర్యంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించగలమని, ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ బాధ్యత నిర్వర్తించాలన్నారు.

- నమస్తే నెట్‌వర్క్

కరకగూడెం: భట్టుపల్లి జడ్పీ పాఠశాలలో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్

అశ్వారావుపేట టౌన్: మానవహారంలో పాల్గొన్న విద్యార్థులు, బూర్గంపహాడ్: ర్యాలీలో అధికారులు, ప్రజాప్రతినిధులు, అన్నపురెడ్డిపల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ములకలపల్లి: మాట్లాడుతున్న హెచ్ఎం

ఉపకార వేతనాల రద్దుపై చర్చించాలి

ఎంపీలకు వినతి పత్రం ఇస్తున్న యాకూబ్‌పాషా

పాల్వంచ, జనవరి 25: కేంద్ర మైనార్టీ ఉపకార వేతనాలను రద్దు చేయడంపై ఈ నెల 31నుంచి జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా ఎంపీలు నామా నాగేశ్వరరావు, కవితను కోరారు.

ఎంపీలకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంఘం నేతల వినతి

కొత్తగూడెం సింగరేణి, జనవరి 25: కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆంతోటి నాగేశ్వరరావు, మోరె రమేష్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోత్ కవితలకు వినతిపత్రం అందించారు.

జైలర్ రామయ్యకు రాష్ట్రపతి అవార్డు

మణుగూరుటౌన్, జనవరి 25: జైళ్లశాఖ ప్రధాన కార్యాలయంలో జైలర్‌గా విధులు నిర్వహిస్తున్న యడారి రామయ్య ప్రెసిడెంట్ మెరిటోరియస్ సర్వీస్–2024 అవార్డుకు ఎంపికయ్యారు. మణుగూరు మండలం, రామానుజవరం గ్రామానికి చెందిన రామయ్యకు రాష్ట్రపతి అవార్డు రావడం పట్ల గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను జైళ్లశాఖ డీజీ సౌమ్యమిశ్రా, ఐజీ, డీఐజీలు అభినందించారు.

డీఎంహెచ్‌వోకు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు

అధికారుల నుంచి అవార్డు అందుకుంటున్న డీఎంహెచ్‌వో శిరీష

కొత్తగూడెం టౌన్, జనవరి 25: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శిరీష బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. హైదరాబాద్‌లో జరిగిన స మావేశంలో డీఎంఈ డాక్టర్ త్రివేణి, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ నుంచి ఆమె అవార్డు అందుకున్నారు. జిల్లాకు అరుదైన గౌరవం దక్కడంపై జిల్లా వైద్యాధికారులు హర్షం వ్యక్తం చేశారు.

పెద్దమ్మగుడిలో చండీహోమం

పాల్వంచ రూరల్, జనవరి 25: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలోని యాగశాలలో అర్చకులు గురువారం చండీహోమం నిర్వహించారు. 15 మంది దంపతులు హోమంలో పాల్గొన్నారు. వారికి అర్చకులు ఆశీర్వచనం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం ఆలయంలోని అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో ప్రత్యేక అర్చన జరిపారు. కార్యక్రమంలో ఈవో రజనీకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ మహీపతి రామలింగం తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన వరంగల్ డిప్యూటీ కమిషనర్

దేవాదాయ, ధర్మాదాయ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ టీ కాంతారావు ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఈవో రజనీకుమారిని ఆదేశించారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పాల్వంచ, జనవరి 25: జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్, స్విమ్మింగ్ క్రీడల్లో పాల్వంచకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులు నోయల్ విన్‌సెంట్, నక్ష, రోడా గ్రేస్, బి.గౌతమ్, సరత్ తబుస్సుమ్ జాతీయ స్థాయిలో 3వ స్థానం సాధించారు. వీరిని కలెక్టర్, డీఈవో వెంకటేశ్వరచారి, డీఎస్‌వో పరంధామరెడ్డి అభినందించారు.

ఉత్తమ సింగరేణి అధికారిగా జీఎం పర్సనల్ బసవయ్య

కొత్తగూడెం సింగరేణి, జనవరి 25: సింగరేణి జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ) కట్టా బసవయ్యను ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. సింగరేణిలో విశేష సేవలు అందించిన ఆయన ఈ ఏడాది ఉత్తమ అధికారిగా ఎంపికైన ఆయన.. శుక్రవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో సీఎండీ ద్వారా సన్మానించడం పొందనున్నారు. 1988 మే 9న సింగరేణిలో వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీగా విధుల్లో చేరిన బసవయ్య. సీనియర్ పీవో, డీవైపీఎం, పర్సనల్ మేనేజర్, డీజీఎం పర్సనల్, ఏజీఎం పర్సనల్, జీఎం పర్సనల్‌గా ఉద్యోగోన్నతులు పొందుతూ విశేష సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన జీఎం పర్సనల్ (వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ)గా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నుంచి, ప్రభుత్వ విభాగాల నుంచి సింగరేణికి రావాల్సిన రూ.5.92 కోట్ల లైసెన్సు ఫీ బకాయిలను రాబట్టడంలో సమర్థంగా పనిచేశారు. ఈఈ సెల్ జీఎంగా ఉన్నప్పుడు అధికారుల 3ఆర్‌డీ పీఆర్‌సీ పే రివిజన్‌ను 18 రోజుల వ్యవధిలో అమలు పర్చారు. ఏరియాల నుంచి డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ఉద్యోగాల గురించి వివిధ కారణాలతో కార్పొరేట్‌కు వచ్చే లేఖలకు వివరణలు ఇచ్చేవారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ప్రాసెస్ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నారు. వీటికి గాను ఈ ఏడాది ఆయన ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు.

నంబర్ ప్లేట్ ట్యాంపరింగ్ చేస్తే కఠిన చర్యలు

అశ్వారావుపేట, జనవరి 25: వాహనాలకు నంబర్ ప్లేట్లు లేకపోయినా, సరిగ్గా కనపించకపోయినా (ట్యాంపరింగ్ చేయడం) కఠిన చర్యలు ఉంటాయని, కేంద్ర మోటార్ వాహన చట్టం కింద కేసులు నమోదు చేస్తామని సీఐ కరుణాకర్ హెచ్చరించారు. వాహనాల నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్‌పై గురువారం అశ్వారావుపేటలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మొదటిసారి పట్టుబడిన వాహనదారులను హెచ్చరించి, నంబర్ ప్లేట్లను సరిచేసుకోవాలని చెప్పి వదిలేశారు. మరోసారి ట్యాంపగింగ్‌తో పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కోర్టులో హాజరుపరుస్తామని చెప్పారు.

మత్స్య సొసైటీలను ఏర్పాటు చేయించాలి

భద్రాచలం, జనవరి 25: గిరిజనులతో మత్స్య సొసైటీలను ఏర్పాటు చేయించాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని ఐటీడీఏ పీవో ఛాంబర్‌లో భద్రాద్రి, ఖమ్మం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల జిల్లా మత్స్య శాఖాధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. పీసా గ్రామసభల ద్వారా చెరువులపై గిరిజనులకు హక్కులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్‌డీవో అశోక్, నాలుగు జిల్లాల మత్స్య శాఖాధికారులు, స్టాటిస్టికల్ అధికారి సురేశ్, డీఎస్వో ప్రభాకర్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

మణుగూరు టౌన్, జనవరి 25: మహిళలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతీ రామచందర్ అన్నారు. గురువారం పీవీ కాలనీ సీఈఆర్‌క్లబ్‌లో నిర్వహించిన మహిళల టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఇస్తున్న వృత్తి విద్య, చేతివృత్తుల శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇల్లెందు లేడీస్‌క్లబ్ సభ్యులు కవిత, జె.భాస్కరి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, వీసం రామకృష్ణయ్య, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సేవా సెక్రెటరీ షాకీర, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొడితే కఠిన చర్యలు

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

బెదిరింపు ఉత్తరాలు రాస్తున్న వ్యక్తి అరెస్టు

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

చుంచుపల్లి, జనవరి 25: ఎవరైనా మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. చుంచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాబూక్యాంప్ ఏరియాలో ఉన్న ఆలయాలు, మసీదులకు, అక్కడ నివసించే సామాన్య ప్రజల చిరునామాలకు మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉత్తరాలు రాస్తున్న వ్యక్తిని గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చుంచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. అశ్వాపురం హెవీ వాటర్‌ప్లాంట్‌లో సీనియర్ క్లర్క్‌గా పనిచేస్తున్న గైక్వాడ్ కైలాష్‌కుమార్ మూడు నెలలుగా మాస్కు కట్టుకొని అసభ్యకరమైన పదజాలంతో, మతపరమైన విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టు బాక్సుల్లో ఉత్తరాలు వేస్తున్నాడు. గతేడాది నవంబర్‌లో జిహాద్ పేరుతో బాబూక్యాంప్‌లోని ఆలయానికి బెదిరింపు ఉత్తరం పంపించిన విషయంలో ఇతడిపై కేసు నమోదు చేశాము. ఇతడిపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో 6 కేసులను నమోదు చేశామని, చంచుపల్లి పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా బుధవారం సాయంత్రం 6 గంటలకు పట్టుకున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం క్లైం, జనవరి 25: జిల్లా కేంద్రంలో మద్యం సిండికేట్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇన్‌చార్జి ఎర్రా కామేష్ ఎస్పీ రోహిత్ రాజుకు గురువారం వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యి అమ్మకాలు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వ్యాపారులను గుర్తించి వారి లైసెన్సులు రద్దు చేయించి, సదరు వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఎస్పీని కోరారు. నాగుల రవికుమార్, చెనిగారపు నిరంజన్‌కుమార్, సాయి తదితరులు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.

గణతంత్ర వేడుకలకు సింగరేణి స్టేడియం ముస్తాబు

ముఖ్య అతిథిగా హాజరుకానున్న సీఎండీ బలరాం

కొత్తగూడెం సింగరేణి, జనవరి 25: గణతంత్ర వేడుకల కోసం కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం ముస్తాబైంది. సింగరేణి సెంట్రల్ వేడుకలను కొత్తగూడెంలో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా సీఎండీ బలరాం పాల్గొననున్నారు. శుక్రవారం ఉదయం 9:05 గంటలకు ముఖ్య అతిథి సీఎండీ జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. అనంతరం జాతీయ గీతాలాపన ఉంటుంది. 9:10 గంటలకు మార్చ్‌ఫాస్ట్, ముఖ్య అతిథి సందేశం, 9:35 గంటలకు ఉత్తమ సింగరేణీయులు, ఉత్తమ అధికారులకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయి. 10:05 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 11.05 గంటలకు బహుమతుల ప్రదానోత్సవాలు, 11:45 గంటలకు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి.

పోడు నరికితే కఠిన చర్యలు

చంద్రుగొండ: ప్లాంటేషన్‌లో మొక్కలను పరిశీలిస్తున్న ఎఫ్‌డీవో కోటేశ్వరరావు

చంద్రుగొండ, జనవరి 25: పోడు నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో కోటేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని బెండాలపాడు అటవీ ప్రాంతాన్ని, చంద్రుగొండ రేంజర్ శ్రీనివాసరావు హత్యాస్థలిని గురువారం పరిశీలించారు. ఆయన మా ట్లాడుతూ... రేంజర్ శ్రీనివాసరావు హత్యాస్థలిని స్మృతి వనంగా మార్చేందుకు ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు వచ్చిన తరువాత కూడా పోడుదారుల ను కొంతమంది ప్రలోభపరిచి పోడు నరికించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం ఉందన్నారు. దీనిని సహించేది లేదని, కరెంటు తీగలతో అడవి జంతువులను వేటాడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రేంజర్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు, జనవరి 25: వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా అడవుల్లో ఫైర్‌లైన్స్ ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మండలంలోని రాజారావుపేట సెక్షన్ వినోభానగర్ బీట్‌లోని ప్లాంటేషన్‌ని గురువారం ఆయన అటవీశాఖ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వీరి వెంట జూలూరుపాడు ఎఫ్ఆర్‌వో ప్రసాదరావు, సిబ్బంది సలీం, రహీం తదితరులు పాల్గొన్నారు.

ప్లాంటేషన్‌ను పరిశీలించిన ఎఫ్‌డీవో

పర్ణశాల, జనవరి 25: మండలంలోని పర్ణశాల సౌత్ సెక్షన్ పెద్ద బండ్రేవు గ్రామంలో ఉన్న 18 హెక్టార్ల ప్లాంటేషన్‌ను ఎఫ్‌డీవో మోహన్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని, అటవీ సంపదను పెంపొందించాలని సూచించారు. రేంజర్ కనకమ్మ, డిప్యూటీ రేంజర్‌లు శోభన్‌నాయక్, అనార్కలీ, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సత్కారం

బూర్గంపహాడ్, జనవరి 25: మండల పరిధిలోని మోరంపల్లిబంజర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేసి ఉద్యోగోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులను గురువారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కె.రుక్మిణీదేవి, ఎ.రఘురామ్‌ప్రసాద్, టి.మోహన్ బాబు ఉద్యోగోన్నతిపై నెల్లిపాక బంజరు, అనంతారం, భట్టుపల్లి పాఠశాలలకు వెళ్లారు. పి.రామనాథం జూలూరుపాడు, డి.మాధవీలత పినపాక పట్టీనగర్‌కు బదిలీపై వెళ్లారు. వీరిని తోటి ఉపాధ్యాయులు సన్మానించారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఎస్ఎంసీ అధ్యక్షుడు సుబ్బిరామిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు మేడం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఉద్యోగోన్నతులు పొందడం వారి మంచి బోధనకు నిదర్శనమని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

'పేట' సమస్యలను పరిష్కరించండి

అశ్వారావుపేట, జనవరి 25: నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలోని సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెంలో గురువారం దిశ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ లేదని, అంబులెన్స్ నిరుపయోగంగా ఉందని వివరించారు.

డ్యూటీ డాక్టర్లను కేటాయించాలి

దమ్మపేట రూరల్, జనవరి 25: దమ్మపేట పీహెచ్‌సీ ఎన్ఆర్‌హెచ్ఎంకు 24 గంటల డ్యూటీ డాక్టర్లను కేటాయించాలని దిశ కమిటీ సభ్యుడు, మందలపల్లి ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ కలెక్టర్‌ను కోరారు. 'దిశ' సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అదనపు ఆంబులెన్స్ ఇవ్వాలని, ఇతరత్రా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్రగాయాలు

కరకగూడెం, జనవరి 25: వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం మండలంలో చోటు చేసుకున్నది. గ్రామస్తులు, స్థానికులు కథనం ప్రకారం.. మండలంలోని బంగారుగూడెం గ్రామం వద్ద అదే గ్రామానికి చెందిన బంగారి లక్ష్మీనర్సయ్య నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి ఓ వ్యక్తి బైక్‌తో ఢీ కొట్టాడ్డంతో తీవ్ర గాయలయ్యాయి. స్థానికులు క్షతగాత్రున్ని కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మండలంలోని లక్ష్మీపురం ప్రధాన రహదారిపై మణుగూరు నుంచి కరకగూడెం వైపు వస్తున్న ఆటో బైక్‌ను ఢీకొట్టడంతో ముడిగ అశోక్‌కు గాయమైంది. స్థానికులు 108 సహాయంతో మెరుగైన వైద్యం కోసం మణుగూరు పట్టణానికి తరలించారు.

తల్లీబిడ్డ మృతిపై కుటుంబ సభ్యుల ఆందోళన

వైద్యుల నిర్లక్ష్యంతోనే మరణాలు సంభవించాయని ఆరోపణ

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 25 (నమస్తే తెలంగాణ): వైద్యుల నిర్లక్ష్యంతోనే ప్రసవం కోసం వచ్చిన గర్భిణితో పాటు కడుపులోని శిశువు మృతిచెందారని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టిన ఘటన గురువారం కొత్తగూడెంలోని రామవరం మాతాశిశు కేంద్రంలో వెలుగుచూసింది. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సుజాతనగర్ మండలం నాయకులగూడెంకి చెందిన చింతాల సింధు (25) నిండు గర్భిణి. బుధవారం ఉదయం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు జిల్లాకేంద్రంలోని రామవరం మాతాశిశు కేంద్రానికి తరలించారు. సాయంత్రమైనా వైద్యులెవరూ ఆమెను పట్టించుకోలేదు. రాత్రి వైద్యులు సింధుకు ప్రసవం చేశారు. ఆమె బిడ్డకు జన్మనిచ్చింది. తర్వాత గంటలోనే తల్లీబిడ్డ మృతిచెందారు. దీంతో మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు గురువారం ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే తల్లీబిడ్డ మృతి చెందారని ఆరోపించారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులకు సర్దిచెప్పి శాంతింపజేశారు. తల్లీబిడ్డ మృతిపై ఆసుపత్రి సూపరిండెంటెండ్ కుమారస్వామిని 'నమస్తే' వివరణ కోరగా.. 'సింధు అనే నిండు గర్భిణి బుధవారం ఆసుపత్రిలో అడ్మిట్ అయిన మాట వాస్తవమే. వైద్యసిబ్బంది ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో పిండం కదలడం లేదని, శిశువు అంతకు రెండు రోజుల క్రితమే మృతిచెందిందని నిర్ధారించారు. దీంతో తల్లి ప్రాణానికి హాని జరుగుతుంది అని భావించి సర్జరీ ద్వారా మృత శిశువును బయటకు తీయిస్తున్నాం. ఈక్రమంలో గర్భిణి కడుపులో రక్తం గడ్డ కట్టి రక్తప్రసరణ ఆగిపోయింది. దీంతో ఆమెను ఖమ్మంలోని పెద్దాసుపత్రికి తరలించాలని బంధువులకు సూచించాం. అందుకు ఆమె కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో ఆమెను కొత్తగూడెంలోని జనరల్ ఆసుపత్రికి తరలించాం. అక్కడ ఆమె చికిత్స పొందుతూ మృతిచెందింది. ఇందులో వైద్యుల నిర్లక్ష్యం ఏమీ లేదు' అని సమాధానమిచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
ఉద్యోగ అవకాశాలు
★ మా సంస్థ నందు JOB చేయుటకు, 10th, Inter, డిగ్రి ఆపై చదివే స్థోమత లేని నిరుద్యోగ యువతీయువకులు కావలెను. Age:18-24లోపు ముఖ్యగమనిక నో ఫీ, రూం ఫ్రీ, సంప్ర||8143293596.
NLG-310749
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె

ములకలపల్లి, జనవరి 25: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె ఉంటుందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ చెప్పారు. దీనినిన ప్రజలంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 29 కార్మిక చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులకు తూట్లు పొడుస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నదని చెప్పారు. వీటికి వ్యతిరేకం సమ్మె జరగనుందని చెప్పారు.

నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భద్రాద్రి రామయ్యకు కల్యాణం

భద్రాచలం, జనవరి 25: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో గురువారం స్వామివారికి అర్చకులు కల్యాణం జరిపించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు జరిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి నిత్య కల్యాణం జరిపారు.

పర్ణశాల రాముడికి పునర్వసు కల్యాణం

పర్ణశాల, జనవరి 25: పర్ణశాల సీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా అర్చకులు స్వామివారికి ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, భరత్‌కుమార్ ఆచార్యులు పునర్వసు కల్యాణం నిర్వహించారు.

అన్నదానానికి రూ. 25వేలు వితరణ

భద్రాచలం, జనవరి 25: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన పాకాలపాటి శివబాబు, మాధురి దంపత